# మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట



కల్వకుర్తిలో పండ్ల వ్యాపారిని బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరుతున్న జైపాల్‌యాదవ్ కూతుళ్లు



ఆమనగల్లులో ముస్లింలతో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి

- కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసింది
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, నవంబర్ 25: రాష్ట్రంలో ముస్లీం, మైనార్టీలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారాని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, కల్వకుర్తి ఎన్నికల ఇన్‌చార్జి గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు మద్దతుగా ఆమనగల్లు పట్టణంలోని శుక్రవారం రాత్రి కారు గుర్తుకు ఓటు వేయాలని ముస్లింలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు స్వయం ఉపాధి కోసం వంద శాతం సబ్సిడీపై లక్ష రూపాయలు అందజేస్తోందన్నారు. స్వయం ఉపాధి కోసం మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారన్నారు. అలాగే ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఏకైక సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. ముస్లిం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మైనార్టీ గురుకుల పాఠశాలలు నెలకొల్పి కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్నది, ముస్లిం ఆడపడుచులకు షాదీముబారక్ కింద రూ.1,0016 అందిస్తుందన్నారు. ఏటా రంజాన్‌కు తోఫా అందజేస్తూ, ఇఫ్తార్ విందులు ఇస్తూ ముస్లింలపై ప్రత్యేక అభిమానాన్ని చాటుతుందన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుందని దుయ్యబట్టారు. బీజేపీ కులాలు,మతాల మధ్య చిచ్చు పెడుతూ మత ఘర్షణలు సృష్టిస్తూ ఓట్లు దన్నుకోవాలని చూస్తుందని విమర్శించారు. సీఎం కేసీఆర్ మరో మారు ముఖ్యమంత్రి కావాలంటే కల్వకుర్తిలో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, ముస్లిం నాయకులు జహంగీర్, ఖాదర్, హనీఫ్, అక్బర్, అఫ్సర్, బీఆర్ఎస్ నాయకులు వస్పుల సాయిలు, జంతుక శివ, గుండమల్ల రాములు, గణేశ్ ఉన్నారు.

## తండ్రి కోసం తనయలు

◆ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

కల్వకుర్తి, నవంబర్ 25: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆయన ముగ్గురు కూతుళ్లు, కోడలు, మనుమరాలు స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి కల్వకుర్తి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ మనోహర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూతుళ్లు వెల్జాల్ గ్రామ సర్పంచ్ సంగీతాశ్రీనివాస్‌యాదవ్, రెండో కూతురు జ్యోతీప్రసాద్ యాదవ్, మూడో కూతురు వాణి, కోడలు మంజుల, మనుమరాలు మమత స్థానిక శివాజీ చౌక్ నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దుకాణదారులకు వద్దకు వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌ను గెలిపించాలని కోరారు. కారుగుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మంజూల, యాదమ్మ, సర్పంచ్ సుశీల, పద్మ, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మల్లీశ్వరి, భారత జాగృతి విద్యావిభాగం జిల్లా అధ్యక్షుడు గణేశ్, కిశోర్, కృష్ణ, జ్యోతి, అంజలి, శారద, శాంతమ్మ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



రాచూర్‌తండాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులు, పాల్గొన్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ నవంబర్ 25: మండలంలోని రాచూర్‌తండాలో బీఆర్ఎస్ నాయకుడు పాత్లవత్ రాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. తండాలో శనివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పాల్గొన్నారు. తెలంగాణలో లంబాడీలను గుర్తించిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. 70ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజనతండాలు ఎంతో వెనుకబడి పోయాయన్నారు. తండాలను ప్రత్యేక జీపీలుగా గుర్తించి, ప్రతి తండాకు బీటి రోడ్డు, సీసీరోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించిన బీఆర్ఎస్ పార్టీని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాటలను నమ్మితే ఆగమైతం

వెల్దండ : కాంగ్రెసోళ్ల కల్లబొల్లి మాటలు నమ్మితే ఆగమైపోతామని, ఆలోచించి ఓటు వేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి, రాచూర్‌తండా, రాచూర్, కుప్పగండ్ల, పెద్దాపూర్, పోతెపల్లి, కొట్ర, బండోన్‌పల్లి, బొల్లంపల్లి, చల్లంపల్లి గ్రామాల్లో గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మరో 50 ఏండ్లు వెనక్కి వెళ్తామన్నారు. కాంగ్రెస్ చెబుతు న్న గ్యారెంటీలు, ఎవరు ముఖ్యమంత్రి అయితే అమలు చేస్తారో చెప్పడం లేదని, వాళ్లలో వాళ్లకు సీఎం కుర్చీ పంచాయితీ మొదలైందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందని, మరోసారి అధికారంలోకి వస్తే అత్తకు ఆసరా పింఛన్ ద్వారా రూ.5వేలు, సౌభాగ్యలక్ష్మి ద్వారా కోడలికి రూ.3వేలు అందించనున్నది, అలాగే సిలిండర్‌ను రూ.400కే ఇస్తుందని అందుకే ప్రజలు బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ, జెడ్పీటీసీ విజితాఆనంద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, ఐజాక్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, పీఏసీసీఎస్ డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, గండికోట రాజు, రాజునాయక్, బాలకృష్ణ, సర్పంచులు వెంకటేశ్వరావు, అంజయ్య, మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, పెద్దాపూర్ ఉపసర్పంచ్ నెంట అలివేలు శ్రీశైలం, కొప్పు పెద్ద శేఖర్, మాడ్గుల వెంకటయ్య, చిన్న శేఖర్, దశరథం, కొండల్ , మహేశ్, రఘు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

కడ్తాల్, నవంబర్ 25: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలువార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించి, మ్యానిఫెస్టోలో ప్రతులను ప్రజలకు అందించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అన్నివిధాలా అభివృద్ధి సాధించాయని తెలిపారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగార్జున్, జంగయ్య, చెన్నయ్య, యాదయ్య, అంజి, భిక్షపతి, పాండు, సురేశ్, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



ముద్విన్‌లో ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, నవంబర్ 25: రాబోయే రోజుల్లో రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు సేవలను మరింత విస్తృత పరుస్తామని జెడ్పీటీసీ, ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన కొట్ర పుల్లమ్మ, కొంక రాములు, ఏక్వాయిపల్లికి చెందిన బద్రిపల్లి సత్తయ్య, జయమ్మ, చరికొండకు చెందిన షబ్బీర్ వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ శుక్రవారం ఉదయం ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ ట్రస్టు తరపున బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ రూ.5వేల చొప్పున రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే రాధాకృష్ణ ట్రస్టు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు యాదయ్య, భారతమ్మ, నర్సింహాగౌడ్, రైతుబంధు సమితి మండల, గ్రామాధ్యక్షులు వీరయ్య, జంగయ్యయాదవ్, పీఏసీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, ఉప సర్పంచ్‌లు వినోద్, ముత్యాలు, నరేశ్, నాయకులు శ్రీను, రాజు, రాఘవరెడ్డి, పర్వతాలు, యాదయ్య, శివ, భిక్షపతి, అంజి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు

చారకొండ, నవంబర్ 25: మాయమాటలు చెప్పి మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ అన్నారు. మండలంలోని గోకారం, చంద్రాయన్‌పల్లిలో ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే 3గంటల కరెంటే వస్తుందన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు రద్దు చేసి రైతుల జీవితాల్లో కారుచీకట్లు నింపుతారని అన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలనికోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పరశురాములు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండల్, వార్డు సభ్యులు కృష్ణయ్య, యాదయ్య, శ్రీనివాస్, అల్లాజి, పర్శ శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి మండలం జిల్లెళ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ జంగయ్య, మహిళలు

## గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

కల్వకుర్తి, నవంబర్ 25: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా శనివారం కల్వకుర్తి మండలంతో పాటు కల్వకుర్తి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు ఓటు వేసి కల్వకుర్తి అభివృద్ధికి సహకరించాలని కోరారు.



ఆమనగల్లు 9వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

## ఆమనగల్లులో హోరెత్తిన ప్రచారం

ఆమనగల్లు, నవంబర్ 25: ఆమనగల్లు మండలంలోని 13 గ్రామ పంచాయతీలతో పాటు మున్సిపాలిటీలోని 15 వార్డులలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు, అధికారంలోకి వస్తే అమలు చేస్తామన్న ప్రజారంజక మ్యానిఫెస్టోను ప్రతి ఓటరుకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపియాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, కౌన్సిలర్ కమఠం రాధమ్మ, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, సీనియర్ నాయకులు సాయిలు, గుత్తి బాలస్వామి, కమఠం వెంకటయ్య, జహంగీర్, భీమయ్య, జయరాం, జంతుక అల్లాజీ, ఎనుమల్ల రమేశ్, తోట కృష్ణ, బీఆర్ఎస్ యూత్ వింగ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.